E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 28-06-2025 (వారం) శనివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



తత్కాల్ రూల్స్, ఆధార్- పాన్ లింక్.. జులై నుంచి రాబోయే మార్పులివే!

» 4లో


## ఇరాన్‌కు రూ.2.5 లక్షల కోట్లు: ప్రతిపాదనను పరిశీలిస్తున్న ట్రంప్ కార్యవర్గం



ఈ కబురు: పౌరుల అవసరాల కోసం అణు విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు ఇరాన్‌కు సహకరించే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యవర్గం పరిశీలిస్తోంది. దీనికింద టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్లు(దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేసేలా ప్రతిపాదన ఉన్నట్లు సీఎన్ఎన్ పత్రిక కథనంలో పేర్కొంది. టెహ్రాన్‌ను ఎలాగైనా చర్చలకు టేబుల్ పైకి తీసుకువచ్చేలా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది.

తరువాయి 2లో

## మున్సిపల్ ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారు?



### రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

ఈకబురు, హైదరాబాద్: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారు..ఎందుకు ఆలస్యం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. పూర్తి వివరాలు తెలుసుకొని తమ ముందు ఉంచాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 11కు వాయిదా వేసింది. ఈ ఏడాది మార్చి 25న నిర్మల్ మున్సిపాలిటీ పాలకవర్గ కాలపరిమితి ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాల్ చేస్తూ నిర్మల్ నటరాజ్‌నగర్‌కు చెందిన రాజేందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీ.విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు.

పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ప్రభాకర్ వాదనలు వినిపిస్తూ.. సర్కార్, ఎస్ఈసీ తీరు చట్టవిరుద్ధమని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 యూ, 243 జెడ్ఏలను ఉల్లంఘించేదిగా ఉందన్నారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019లోని నిబంధనలను ప్రభుత్వం పాటించకపోవడం, మూడు నెలలు గడిచినా ఎలాంటి చర్యలు చేపట్టపోవడంతో హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. అయితే ప్రభుత్వానికి సమయం ఇవ్వకుండా ఎలా ఆదేశాలిస్తామని న్యాయమూర్తి ప్రశ్నించారు.

తరువాయి 2లో

## కదిలిన జగన్నాథుని రథ చక్రాలు

### వేడుకగా విశ్వప్రసిద్ధ రథయాత్ర భక్తజన సంద్రంగా పూరీ



ఈ కబురు: హరిబోల్, జై జగన్నాథ్ అన్న భక్తుల నినాదాల మధ్య శుక్రవారం ఒడిశాలోని పూరీలో జగన్నాథుని నందిఘోష్ రథం కదిలింది. లక్షల మంది భక్తుల రాకతో పూరీ దివ్యధామం జనసంద్రాన్ని తలపించింది. శ్రీక్షేత్ర యంత్రాంగం పర్యవేక్షణలో పురుషోత్తముని సేవలన్నీ నిర్ణీత వేళల్లో జరిగాయి. తెల్లవారుజాము 4 గంటలకే ఆలయం తలుపులు తెరిచిన సేవాయత్‌లు జగన్నాథుడు, బలభద్ర, సుభద్ర, సుదర్శనుడితో కూడిన సన్నిధిలో మంగళహారతి, మైలం, అబకాశ, గోపాలవల్లభ సేవలు నిర్వహించారు. తర్వాత పాహండి వేడుకలో భాగంగా చతుర్ధామూర్తులకు చాలమాల, సెనాపట అలంకరించారు. 10.40 గంటలకు ప్రారంభమైన పాహండి 12.10 గంటలకు ముగిసింది. రథాలు అధిరోహించిన దారు విగ్రహాల సన్నిధిలో ఇతర సేవలు కొనసాగాయి. మధ్యాహ్నం 2.05 గంటలకు పూరీ శంకరాచార్య నిశ్చలానంద సరస్వతి శిష్యగణంతో రథాలపైకి వచ్చి పూజలు చేశారు. పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ ఆనవాయితీ ప్రకారం చతుర్ధామూర్తుల సన్నిధిలో బంగారు చీపురుతో చెరా పహరా చేసి, కస్తూరి కల్లాపి చల్లి హారతులిచ్చారు. అనంతరం రథాలకు అశ్వాలు, సారథులు అమర్చి తాళ్లు కట్టారు. తొలుత 4.10 గంటలకు బలభద్రుని తాళధ్వజ రథం యాత్రగా బొడొదండొ మీదుగా గుండిచాదేవి ఆలయం వైపు కదిలింది. దేవీ సుభద్ర దర్పదళన్, చివరిగా పురుషోత్తముని నందిఘోష్ రథాలు అమ్మ మందిరానికి కదిలాయి. భక్తులు జగన్నాథుడిని స్మరిస్తూ రథాలు లాగేందుకు పోటీపడ్డారు. చీకటిపడే వరకూ రథయాత్ర సాగింది. 7.10 గంటలకూ రథాలు గుండిచాదేవి మందిరానికి చేరుకోకపోవడంతో యాత్రను మధ్యలోనే నిలిపివేశారు. నేడు నిలిపివేసిన చోటు నుంచే యాత్ర మళ్లీ ప్రారంభించి.. రథాలను గుండిచా మందిరానికి చేర్చనున్నారు.

తరువాయి 2లో

రెండో టెస్టుకు బుమ్రా దూరం?

» 6లో



కన్నప్పను కాపాడిన రుద్ర!

» 5లో



మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకూడదంటే.. కేసీఆర్, కేటీఆర్‌కు శిక్ష పడాలి: విశ్వేశ్వర్‌రెడ్డి

» 2లో



జూలైలో బ్యాంకు సెలవులు.. ఇదిగో ఈ రోజుల్లోనే..

» 4లో



## మాటిచ్చి తప్పడం రేవంత్‌కు అలవాటు..



ఈ కబురు: కుటుంబ పోషణ భారంగా మారి రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇవాళ పటన్‌చెరు లో ఆయనను ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను బీఆర్ఎస్ పార్టీ ముందుండి నడిపించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సాగునీటి రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి నెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ రంగానికి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యతనిచ్చి బాగు చేస్తే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి మేడిగడ్డపై దుర్‌ష్ప్రచారం మానుకోవాలని, ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.ఏడాదిన్నర పాలనలో జరిగిన ప్రాజెక్టుల ప్రమాదాలు..

తరువాయి 2లో



ఎమ్మెల్సీ కవితతో కేంద్ర మంత్రి అథవాలే భేటీ

» 3లో



మేడిగడ్డ, మంజీరాలకు మరమ్మతులు చేపట్టాలి

» 3లో

## ఎత్తిపోతల పథకాల పనులపై మంత్రి ఉత్తమ్ అసంతృప్తి



ఈ కబురు: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని పాత వెల్లటూరు వ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్‌తో కలిసి పర్యటించిన మంత్రి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖలతో పాటు ఎంబీసీ కెనాల్ కాంట్రాక్టర్ పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. రైతుల భూముల స్వాధీనం లోపాలు, నష్టపరిహారం చెల్లింపుల్లో జాప్యం ఉన్నట్లు పేర్కొన్నారు. సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులను గట్టిగా ఆదేశించారు.

రూ. 1450 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ముక్త్యాల బ్రాంచ్ ఎత్తిపోతల పథకం ద్వారా హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 53,000 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు.

తరువాయి 3లో



న్యూస్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య

తెలుగు జర్నలిస్ట్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. న్యూస్ రీడర్, యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) శుక్రవారం బలవర్మణానికి పాల్పడ్డారుసమాచారం.

» 2లో

2 | ఈ-కబురు | 28- 06 -2025 శనివారం | e-kaburu.com

మొదటి పేజీ తరువాయి

# ఈగల్ ఉంది జాగ్రత్త: సీఎం రేవంత్



ఈ కబురు: హరిబోల్, జై జగన్నాథ్ అన్న భక్తుల నినాదాల మధ్య శుక్రవారం ఒడిశాలోని పూరీలో జగన్నాథుని నందిఘోష్ రథం కదిలింది. లక్షల మంది భక్తుల రాకతో పూరీ దివ్యధామం జనసంద్రాన్ని తలపించింది. శ్రీక్షేత్ర యంత్రాంగం పర్యవేక్షణలో పురుషోత్తముని సేవలన్నీ నిర్ణీత వేళల్లో జరిగాయి. తెల్లవారుజాము 4 గంటలకే ఆలయం తలుపులు తెరిచిన సేవాయత్‌లు జగన్నాథుడు, బలభద్ర, సుభద్ర, సుదర్శనుడితో కూడిన సన్నిధిలో మంగళహారతి, మైలం, అబకాశ, గోపాలవల్లభ సేవలు నిర్వహించారు. తర్వాత పొహండి వేడుకలో భాగంగా చతుర్ధామూర్తులకు చాలమాల, సెనాపట అలంకరించారు. 10.40 గంటలకు ప్రారంభమైన పొహండి 12.10 గంటలకు ముగిసింది. రథాలు అధిరోహించిన దారు విగ్రహాల సన్నిధిలో ఇతర సేవలు కొనసాగాయి. మధ్యాహ్నం 2.05 గంటలకు పూరీ శంకరాచార్య నిశ్చలానంద సరస్వతి శిష్యగణంతో రథాలపైకి వచ్చి పూజలు చేశారు. పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ ఆనవాయితీ ప్రకారం చతుర్ధామూర్తుల సన్నిధిలో బంగారు చీపురుతో చెరా పహరా చేసి, కస్తూరి కల్లాపి చల్లి హారతులిచ్చారు. అనంతరం రథాలకు అశ్వాలు, సారథులు అమర్చి తాళ్లు కట్టారు. తొలుత 4.10 గంటలకు బలభద్రుని తాళధ్వజ రథం యాత్రగా బొడొదండొ మీదుగా గుండిచా దేవి ఆలయం వైపు కదిలింది. దేవీ సుభద్ర దర్పదళన్, చివరిగా పురుషోత్తముని నందిఘోష్ రథాలు అమ్మ మందిరానికి కదిలాయి. భక్తులు జగన్నాథుడిని స్మరిస్తూ రథాలు లాగేందుకు పోటీపడ్డారు. చీకటిపడే వరకూ రథయాత్ర సాగింది. 7.10 గంటలకూ రథాలు గుండిచాదేవి మందిరానికి చేరుకోకపోవడంతో యాత్రను మధ్యలోనే నిలిపివేశారు. నేడు నిలిపివేసిన చోటు నుంచే యాత్ర మళ్లీ ప్రారంభించి.. రథాలను గుండిచా మందిరానికి చేర్చనున్నారు. భక్తజనుల మధ్య బొడొదండొ మీదుగా సాగుతున్న ముగ్గురు మూర్తుల రథయాత్ర

మంత్రులంతా కలిసి..

గవర్నరు కంభంపాటి హరిబాబు దంపతులు, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి దంపతులు, కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ శెఖావత్‌తోపాటు ఒడిశా మంత్రులంతా భక్తులతో కలిసి రథాలు లాగారు. ఇలా చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. వేడుకలో సుమారు 12 లక్షల మంది భక్తులు పాల్గొన్నారని శ్రీక్షేత్ర పాలనాధికారి అరవిందపాఢి తెలిపారు.

తల్లి చెంత 9 రోజులు

పెంచిన తల్లి గుండిచా దేవి ఆలయానికి రథయాత్రగా వెళ్లిన జగన్నాథుడు అక్కడ 9 రోజులుంటాడు. జులై 5న తిరుగుయాత్ర (బహుడా)గా శ్రీక్షేత్రానికి చేరుకుంటాడు.

అహ్మదాబాద్ జగన్నాథ రథయాత్రలో ఏనుగు అలజడి

ఏనుగు దూసుకురావడంతో చెల్లాచెదురవుతున్న భక్తులు

అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో శుక్రవారం 148వ జగన్నాథ రథయాత్రకు వేల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. పురవీధుల గుండా 16 కి.మీ. మేర సందడిగా కొనసాగిన ఈ యాత్ర పూర్తికావడానికి 12 గంటలు పట్టింది. ఈ క్రమంలో శబ్దాలకు బెదిరి ఓ మగ ఏనుగు బారికేడ్‌ను విరగ్గొట్టుకొని రహదారి పక్కకు దూసుకొచ్చింది. దీంతో జనాలు తోసుకోవడంతో ఓ వ్యక్తి గాయపడ్డారు. అయితే మావటీలు గజరాజును అదుపు చేయడంతో ఆ తర్వాత యాత్ర ప్రశాంతంగా కొనసాగింది.

మొదటి పేజీ తరువాయి

## మున్సిపల్ ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారు?



ఈ కబురు, హైదరాబాద్: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారు..ఎందుకు ఆలస్యం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. పూర్తి వివరాలు తెలుసుకొని తమ ముందు ఉంచాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 11కు వాయిదా వేసింది. ఈ ఏడాది మార్చి 25న నిర్మల్ మున్సిపాలిటీ పాలకవర్గ కాలపరిమితి ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాల్ చేస్తూ నిర్మల్ నటరాజ్‌నగర్‌కు చెందిన రాజేందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీ.విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు.పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ప్రభాకర్ వాదనలు వినిపిస్తూ.. సర్కార్, ఎస్ఈసీ తీరు చట్టవిరుద్ధమని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 యూ, 243 జెడ్‌ఏలను ఉల్లంఘించేదిగా ఉందన్నారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019లోని నిబంధనలను ప్రభుత్వం పాటించకపోవడం, మూడు నెలలు గడిచినా ఎలాంటి చర్యలు చేపట్టపోవడంతో హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. అయితే ప్రభుత్వానికి సమయం ఇవ్వకుండా ఎలా ఆదేశాలిస్తామని న్యాయమూర్తి ప్రశ్నించారు.కేంద్ర ఎన్నికల కమిషన్ పాత్ర ఉంటుందా అని అడిగారు. ఎస్ఈసీ తరపున సీనియర్ న్యాయవాది విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎస్‌సీఐ పాత్ర ఉండదన్నారు. వార్డుల రిజర్వేషన్లు సహా అన్ని అంశాలు పూర్తి చేసిన తర్వాతే కమిషన్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తుందని చెప్పారు. దీనిపై ఏజీపీ సౌమ్య స్పందిస్తూ.. సర్కార్ నుంచి సూచనలు తీసుకొని చెప్పేందుకు రెండు వారాలు సమయం కావాలని విజ్ఞప్తి చేశారు. దీంతో న్యాయమూర్తి.. విచారణను వాయిదా వేస్తూ, ఆ లోగా వివరాలు వెల్లడించాలని ఆదేశించారు. ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎంఏయూడీ ముఖ్య కార్యదర్శి, నిర్మల్ కలెక్టర్, కమిషనర్, ఎస్ఈసీలకు నోటీసులు జారీ చేశారు.

మొదటి పేజీ తరువాయి

## ఇరాన్‌కు రూ.2.5 లక్షల కోట్లు: ప్రతిపాదనను పరిశీలిస్తున్న ట్రంప్ కార్యవర్గం



ఈ కబురు: పౌరుల అవసరాల కోసం అణు విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు ఇరాన్‌కు సహకరించే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యవర్గం పరిశీలిస్తోంది. దీనికింద టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్లు(దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేసేలా ప్రతిపాదన ఉన్నట్లు సీఎన్‌ఎన్ పత్రిక కథనంలో పేర్కొంది. టెహ్రాన్‌ను ఎలాగైనా చర్చలకు టేబుల్ పైకి తీసుకువచ్చేలా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది.ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిన మర్నాడు ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, గల్ఫ్ దేశాల ప్రతినిధులతోను శ్వేతసౌధంలో కొన్ని గంటల పాటు సమావేశం అయ్యారు. అదే సమయంలో కొందరు అమెరికా, పశ్చిమాసియా ప్రతినిధులు ఇరాన్‌కు చెందిన కీలక నాయకులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఈ చర్చలు కొనసాగుతున్నట్లు సీఎన్‌ఎన్ వెల్లడించింది. కాకపోతే ఇరాన్ అణుశుద్ధి చేపట్టకూడదన్న తమ విధానంలో మాత్రం ఎటువంటి రాజీ పడకూడదని అమెరికా భావిస్తోంది. ప్రాథమికంగా పౌర అణు కార్యక్రమానికి 20 నుంచి 30 బిలియన్ డాలర్లు ఖర్చు కావచ్చని అంచనాకు వచ్చింది.అరబ్ భాగస్వాములు కూడా ఈ ఖర్చులో కొంత పంచుకోవాలని అమెరికా ఆశిస్తోంది. కొన్నాళ్ల క్రితం ఇరాన్-అమెరికా మధ్య చర్చల్లో కూడా పౌర అణు విద్యుత్తు కేంద్రాల ఏర్పాటు అంశం ప్రస్తావనకు వచ్చింది. ఆంక్షల తొలగింపుతోపాటు, వివిధ బ్యాంకుల్లో అమెరికా స్తంభింపజేసిన 6 బిలియన్ డాలర్లను వినియోగించుకొనే అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన వచ్చింది. మరోవైపు ఇరాన్ మాత్రం అణుచర్చలు జరిపే ఉద్దేశం తమకు లేదని ఇప్పటికే తేల్చిచెప్పింది. ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా చేసిన దాడులు తమ అణుకేంద్రాలకు తీవ్ర నష్టం కలిగించాయని చెప్పారు. ప్రస్తుతం ఈ చర్చల కోసం ఖతార్ మధ్యవర్తిత్వం వహిస్తోందని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ వెల్లడించారు. ఇటీవల జరిగిన నాటో సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ వచ్చే వారం టెహ్రాన్‌తో చర్చలు జరుపుతానని ప్రకటించడం గమనార్హం.

మొదటి పేజీ తరువాయి

## ఎత్తిపోతల పథకాల పనులపై మంత్రి ఉత్తమ్ అసంతృప్తి



ఈ కబురు: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని పాత వెల్లటూరు వద్ద నిర్మాణంలో ఉన్న ముక్త్యాల బ్రాంచ్ ఎత్తిపోతల పథకం పనులపై నీటి పారుదల & పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్‌తో కలిసి పర్యటించిన మంత్రి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖలతో పాటు ఎంబీసీ కెనాల్ కాంట్రాక్టర్ పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. రైతుల భూముల స్వాధీనం లోపాలు, నష్టపరిహారం చెల్లింపుల్లో జాప్యం ఉన్నట్లు పేర్కొన్నారు. సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారుల ను గట్టిగా ఆదేశించారు.రూ. 1450 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ముక్త్యాల బ్రాంచ్ ఎత్తిపోతల పథకం ద్వారా హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 53,000 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఇది భవిష్యత్ తరాలకు అత్యంత ఉపయోగకరమవుతుందని మంత్రి తెలిపారు.అనంతరం రూ. 37.70 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నక్కగూడెం ఎత్తిపోతల పథకం (3,200 ఎకరాల ఆయకట్టు), రూ. 394.10 కోట్లతో నిర్మాణంలో ఉన్న రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం (14,100 ఎకరాల ఆయకట్టు) పనులను కూడా మంత్రి పరిశీలించారు.భూ నిర్వాసితుల విషయంలో సానుకూలంగా స్పందిస్తున్న ప్రభుత్వం, మొట్టమొదటిసారిగా ఎత్తిపోతల పథకాల్లో నష్టపరిహారం చెల్లింపును వేగవంతం చేస్తోందని అన్నారు.పైపులైన్ వేసిన తరువాత రైతులు మళ్లీ ఆ భూముల్లో సాగు చేసుకునే వీలుంటుందని వివరించారు.హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మార్చే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేస్తున్నాను. అభివృద్ధే నా ధ్యేయం" అని మంత్రి ఉత్తమ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, తహసిల్దార్ సురేందర్ రెడ్డి, సీఐ రజిత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరాల కొండారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మోర్తల సీతారెడ్డి, దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, రౌతు అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మాటిచ్చి తప్పడం రేవంత్‌కు అలవాటు..



ఈ కబురు: కుటుంబ పోషణ భారంగా మారి రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇవాళ పటన్‌చెరు లో ఆయనను ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను బీఆర్ఎస్ పార్టీ ముందుండి నడిపించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సాగునీటి రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి నెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ రంగానికి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యతనిచ్చి బాగు చేస్తే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి మేడిగడ్డపై దుష్ప్రచారం మానుకోవాలని, ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఏడాదిన్నర పాలనలో జరిగిన ప్రాజెక్టుల ప్రమాదాలు.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అంటూ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హరీశ్‌రావు విమర్శించారు. 'ఖమ్మంలో పెద్దవాగు కొట్టుకుపోయింది. నల్లగొండలో సుంకిశాల కుప్ప కూలింది. పాలమూరులో వట్టెం పంప్ హౌస్ జలమయమైంది. నల్లగొండలో ఎస్‌ఎల్‌బీసీ కుప్పకూలింది. జూరాల ప్రాజెక్టు గేట్ల రోప్స్ తెగిపోయాయి. మంజీర డ్యామ్ అప్రాన్ వరద ధాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌లలో పగుళ్లు వచ్చాయి. కాంగ్రెస్ చేతగానితనం వల్లే ఈ ప్రమాదాలు జరిగినా ఎన్‌డీఎస్‌ఏకు కనిపించవు'అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిన వెంటనే ఎన్‌డీఎస్‌ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన ప్రమాదాలు కనిపించడం లేదని ధ్వజమెత్తారు. బనకచర్ల ద్వారా ఏపీకి నీళ్లు తరలించే కుట్ర జరుగుతోందని అన్నారు. రాజకీయ ఎజెండాల కోసం తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని బలి చేయొద్దని హరీశ్‌రావు హితవు పలికారు.కాగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో జరిగిన 142 మంది ఆటో కార్మికుల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని ఆయన విమర్శించారు. పటాన్‌చెరు ఆటోడ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారిందని వారు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. సీఎం రేవంత్ ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని హరీశ్ డిమాండ్ చేశారు.

## న్యూస్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య



**తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య**

తెలుగు జర్నలిస్ట్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. న్యూస్ రీడర్, యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) శుక్రవారం బలవర్మణానికి పాల్పడ్డారు. చిక్కడపల్లి ఠాణా పరిధి జవహర్‌నగర్‌లోని ఆమె నివాసంలో రాత్రి 10.30 గంటలకు ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ వివరాల ప్రకారం...

ఈ కబురు:ఫ్యానుకు లుంగీతో ఉరేసుకొని తనువు చాలించింది. ఐదేళ్ల క్రితం భర్తతో విడాకులు తీసుకున్న ఆమె.. కూతురు, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని సమాచారం. ఆమె మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్వేచ్ఛ తల్లిదండ్రులు రాంనగర్‌లో ఉంటున్నారు. తండ్రి శంకర్ ఉమ్మడి ఏపీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయగా.. తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలో పనిచేస్తున్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.న్యూస్ రీడర్, ప్రెసెంటెర్, యాంకర్ గా పలు న్యూస్ చానెల్స్ లో పని చేశారు. డిజిటల్ కంటెంట్ క్రియేటర్ గాను ఈమె గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు కూడా.చిన్న వయసులో యాంకర్ స్వేచ్ఛ.. అదీ బలవన్మరణానని పాల్పడటం పట్ల పలువురు జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకూడదంటే.. కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి: విశ్వేశ్వర్‌రెడ్డి

ఈ కబురు,హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్‌పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.

అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. '' ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతంలోనూ నేను ఫిర్యాదు చేశాను'' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.



# ఎమ్మెల్సీ కవితతో కేంద్రమంత్రి అథవాలే భేటీ



ఈ కబురు: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కేంద్ర సామాజిక, న్యాయశాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే భేటీ అయ్యారు. హైదరాబాద్‌కు విచ్చేసిన ఆయన కవిత ఆహ్వానం మేరకు శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి చేస్తున్న బీసీ ఉద్యమం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చించారు. అదే సమయంలో బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించడానికి చొరవ తీసుకోవాలని కవిత వినతిపత్రం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి గానూ తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసి రాష్ట్రపతి ఆమోదానికి పంపించిన బిల్లులను త్వరగా ఆమోదించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాజ నిర్మాణంలో, నాగరికత వికాసంలో బహుజనుల పాత్ర అత్యంత కీలకమైనదని, అదే సమయంలో స్థానిక సంస్థల్లో ఆ వర్గాల ప్రాతినిధ్యం వారి జనాభా ప్రాతిపదికన లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు.సమాన అవకాశాల కోసం ఓబీసీలు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో సుదీర్ఘకాలంగా ఉద్యమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ న్యాయమైనదని తెలంగాణ జాగృతి బలంగా విశ్వసిస్తున్నదని, ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామికంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని వివరించారు. దాంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, శాసన మండలిలో రెండు వేర్వురు బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదించింది రాష్ట్రపతి ఆమోదానికి పంపించిందని గుర్తు చేశారు. అయితే.. రాష్ట్రపతి ఆమోదానికి బిల్లులు పంపించి చాలా కాలం గడుస్తున్నా ఇంకా ఆమోద ముద్ర పడని విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, రూప్‌సింగ్, మరిపల్లి మాధవి, మహేందర్ ముదిరాజ్, మనోజ్‌గౌడ్, యూనైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివ శంకర్, కో ఆర్డినేటర్ ఆలకుంట హరి తదితరులు పాల్గొన్నారు.



# మేడిగడ్డ, మంజీరాలకు మరమ్మతులు చేపట్టాలి

ఈ కబురు: సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ సర్కారు అసమర్థతతో నిన్న జూరాల ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవక ముందే.. హైదరాబాద్ జంట నగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. "స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్(ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే.. ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి, దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆప్రాన్ కొట్టుకుపోవడం, స్పిల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఓ నివేదిక ఇచ్చినా.. ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం దుర్మార్గం. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉద్ధృతి పెరిగితే.. మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయాలు మాని.. అటు మేడిగడ్డ బ్యారేజీకి, ఇటు మంజీరా బ్యారేజీకి వెంటనే మరమ్మతు చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# 3 విడతల్లో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్



***నేటి నుంచి మొదలు.. ఆగస్టు 23తో పూర్తి***

***ఈసారి కొత్తగా మాక్ కౌన్సెలింగ్***

***కౌన్సెలింగ్‌కు 176 ఇంజనీరింగ్ కాలేజీలు***

***కొత్తగా పాలమూరు, శాతవాహన,హెల్త్ సైన్సెస్***

***షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్***

ఈ కబురు:రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం నుంచి మొదలు కానుంది. శనివారం నుంచే విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 3 విడతలుగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఆగస్టు23 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలోని ఇంజనీరింగ్ ప్రవేశాల కమిటీ శుక్రవారం మండలి కార్యాలయంలో సమావేశమైంది. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన, మండలి వైస్ చైర్మన్లు ప్రొ. ఇటిక్యాల పురుషోత్తం, ప్రొ. ఎస్‌కే మహమ్మూద్, మండలి కార్యదర్శి ప్రొ. శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూహెచ్ రెక్టార్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. 176 కాలేజీల్లో ప్రవేశాలు: రాష్ట్రవ్యాప్తంగా 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. ప్రభుత్వ యూనివర్సిటీలకు చెందిన కాలేజీలు 19 ఉన్నాయి. మొత్తం 175 కాలేజీలు గత ఏడాది కౌన్సెలింగ్‌లో పాల్గొన్నాయి. ఈ ఏడాది రెండు ప్రైవేటు కాలేజీలు మూసివేత కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అయితే, కొత్తగా పాలమూరు, శాతవాహన, కొత్తగూడెం హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీ కాలేజీలు కౌన్సెలింగ్‌లో పాల్గొంటున్నాయి. ఈ లెక్కన ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన 176 కాలేజీలు ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో పాల్గొంటాయి.గత సంవత్సరం కన్వీనర్ కోటా కింద 89,970 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కొత్త యూనివర్సిటీలు రావడంతో ఈసారి స్వల్పంగా సీట్లు పెరిగే అవకాశం ఉంది. వచ్చే నెల 6వ తేదీ నాటికి అనుబంధ గుర్తింపు పొందిన కాలేజీల జాబితాతో పాటు, అందులో సీట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఫీజుల పెంపుపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. 2022లో నిర్ణయించిన ఫీజులే ఈ ఏడాది కూడా వసూలు చేయాలని ఇప్పటివరకు నిర్ణయం జరిగిందని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈసారి జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించిన జోసా కౌన్సెలింగ్ తరహాలో మాక్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# జులై 2 నుంచి మోదీ 5 దేశాల పర్యటన

ఈ కబురు:దిల్లీ: ప్రధాని మోదీ జులై 2-9 తేదీల మధ్య విదేశాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఐదు దేశాలు సందర్శిస్తారు. పర్యటనలో భాగంగా మోదీ బ్రెజిల్‌లో నిర్వహించే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. భారత్, రష్యా, చైనా సహా మొత్తం పది దేశాలు బ్రిక్స్ కూటమిలో ఉన్నాయి. బ్రెజిల్‌తో పాటు ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాల్లో మోదీ పర్యటిస్తారని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. మోదీ ముందుగా జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. ప్రధాని హోదాలో మోదీ ఘనా సందర్శించడం ఇదే ప్రథమం. ట్రినిడాడ్ అండ్ టొబాగోలో ఆయన ఆ దేశ అధ్యక్షుడు క్రిస్టిన్ కార్లా కంగాలూతో పాటు ప్రధానమంత్రి కమ్లా పర్సాద్ బిస్సెస్సార్‌తో సంప్రదింపులు జరుపుతారు. 1999 అనంతరం భారత ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటించడం ఇదే ప్రథమం. అర్జెంటీనాలో ఆయన రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు సహజవాయువు, పునరుత్పాదక విద్యుత్తు వంటి అంశాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యంపై సంప్రదింపులు జరుపుతారు. అనంతరం ఆయన బ్రెజిల్‌లో పర్యటిస్తారు. ప్రధానమంత్రి మోదీ బ్రెజిల్ దేశాన్ని అధికారికంగా సందర్శించడం ఇది నాలుగోసారి. చివరగా మోదీ నమీబియా దేశంలో పర్యటిస్తారు. నమీబియా అధ్యక్షుడు నెటుంబో నంది నదైత్వాతో అధికారిక చర్చలు నిర్వహిస్తారు.



# డిజిటల్ సంతకాలు చేసే విషయంలో గందరగోళం




ఈ కబురు: భూభారతి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు ప్రారంభమయ్యాయి. వీటికి తోడు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడంలో సిబ్బంది అవగాహన లేమి ఇబ్బందులు తెచ్చి పెడుతోంది. వ్యవసాయ భూములపై కోర్టులు ఇచ్చే తీర్పులు అమలుచేసే సమయంలో ఎంచుకోవాల్సిన ఆప్షన్ల విషయంలో కొందరు రెవెన్యూ అధికారులు గందరగోళానికి గురవుతున్నారు. దీంతో కొత్తగా దరఖాస్తు చేసినా పాత పట్టాదారు పేరు మీదనే డిజిటల్ సంతకాలు వస్తున్నాయని తెలుస్తోంది. ఈ దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా తహసీల్దార్ల డిజిటల్ సంతకం వరకు సాఫీగానే సాగుతోందని, ఆ తర్వాత జరగాల్సిన అప్‌డేషన్ జరగడం లేదని సమాచారం.రికార్డుల్లో పేరు మార్పు జరగడం లేదని చాలా కాలంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని చాలా చోట్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయి. అయితే, ఈ కోర్టు కేసుల అమలు విషయంలో డిజిటల్ సంతకాలు చేసే సమయంలో ఆర్డీఓలు ఆప్షన్ ఎంచుకోవాల్సి ఉంటుందని, పట్టాదారు మారుతున్నాడనే ఆప్షన్‌ను ఎంచుకుంటేనే కొత్త పట్టాదారుకు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్‌కు అవకాశం వస్తుందని, లేదంటే పాత పట్టాదారు పేరు మీదనే ప్రక్రియ పూర్తయినట్టు చూపిస్తోందని సమాచారం.ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన భూభారతి సదస్సుల్లో 20 వేలకు పైగా కోర్టు కేసులు/పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తులు వచ్చాయని రెవెన్యూ వర్గాలు చెపుతున్నాయి. కోర్టు కేసులను పరిష్కరించే లాగిన్ ఉన్న ఆర్డీఓలు డిజిటల్ సంతకాలు చేసే సమయంలో ఆప్షన్లను సరిగా ఎంచుకోవాల్సి ఉంటుందని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

**నెమ్మదిగా రిజిస్ట్రేషన్లు..**

గత ఐదు రోజులుగా భూభారతి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్లు నెమ్మదిగా జరుగుతున్నాయి. స్లాట్ బుకింగ్ సవ్యంగానే జరుగుతున్నా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి పూర్తయ్యేంత వరకు సర్వర్ నెమ్మదిగా సాగుతోందని రెవెన్యూ వర్గాలంటున్నాయి. డిజిటల్ సంతకాలు, డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసే సమయంలో ఎక్కువ సమయం తీసుకుంటోందని.. దీంతో 15–20 నిమిషాల్లో పూర్తయ్యే ప్రక్రియకు 40–45 నిమిషాలు పడుతోందని చెబుతున్నారు.

ఈ విషయంపై హైదరాబాద్‌లోని మెయిన్ సర్వర్ కార్యాలయాన్ని సంప్రదించగా సాంకేతిక సమస్య ఉందని, నాలుగైదు రోజుల్లో సర్దుకుంటుందని చెబుతున్నారు. పోర్టల్ అప్‌డేట్ అవుతున్న సందర్భంలో కొన్ని సమస్యలు వస్తాయని, వాటంతట అవే సర్దుకుంటాయని చెబుతున్నట్లు సమాచారం.

# అమెరికా సుప్రీం కోర్టులో ట్రంప్‌నకు భారీ విజయం!



ఈ కబురు:అమెరికా అధ్యక్షుడు ఇచ్చే ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాలు అడ్డుకుంటున్న విషయం తెలిసిందే. దీనిపై సుప్రీం కోర్టుకు వెళ్లిన డొనాల్డ్ ట్రంప్ కు భారీ ఊరట లభించింది. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లను నిలిపివేసే జాతీయ స్థాయిలో ప్రభావితం చూపే అధికారం దిగువస్థాయి న్యాయమూర్తులకు లేదని స్పష్టం చేసింది. అయితే, జన్మతః పౌరసత్వం రద్దు చేస్తూ గతంలో ట్రంప్ జారీచేసిన ఆదేశాల చట్టబద్ధతపై మాత్రం న్యాయస్థానం స్పష్టత ఇవ్వలేదు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన వెంటనే జన్మతః పౌరసత్వం రద్దు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ పలు రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజంక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఇలా తన ఆదేశాలను న్యాయస్థానాలు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ అధ్యక్షుడు ట్రంప్ అక్కడి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యాంగపరమైన విధులు నిర్వహించకుండా ఇవి అడ్డుకుంటున్నాయని అందులో పేర్కొన్నారు. వీటిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. న్యాయశాఖ వాదనతో ఏకీభవించింది.అమెరికా చట్టాల ప్రకారం ఆ దేశ పౌరులకు పుట్టిన వారికి మాత్రమే కాకుండా.. అక్కడ జన్మించిన ప్రతి ఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. అమెరికా, కెనడా, మెక్సికో సహా 30కిపైగా దేశాలు జన్మతః పౌరసత్వాన్ని కల్పిస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగినప్పటికీ ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దానికి బ్రేక్ పడింది.

# మారుతీ కారు ఓనర్లకు గుడ్ న్యూస్..

ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ తమ సర్వీస్ నెట్‌వర్క్‌ను మరింతగా పెంచుకోవడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం 5,400గా ఉన్న టచ్‌పాయింట్ల సంఖ్యను 2030-31 నాటికి 8,000కు పెంచుకోనుంది. వివిధ రకాల కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు, అలాగే తమ ఎలక్ట్రిక్ వాహన ఆవిష్కరణకు కూడా ఇది ఉపయోగపడుతుందని మారుతీ సుజుకీ ఇండియా ఎండీ హిసాషి తకెయిచి తెలిపారు.
1,000 పైగా నగరాల్లో 1,500 ఈవీ ఎనేబుల్డ్ సర్వీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వీటిలో సుశిక్షితులైన సిబ్బంది, అధునాతనమైన పరికరాలు ఉంటాయని తకెయుచి చెప్పారు. మే నెలలో తమ సంస్థ భారీ స్థాయిలో 24.5 లక్షల వాహనాలను సర్వీస్ చేసినట్లు వివరించారు.
మరోవైపు అత్యవసర సమయాల్లో ఎమర్జెన్సీ ఆన్‌రోడ్ అసిస్టెన్స్ కోసం ప్రత్యేకమైన క్విక్ రెస్పాన్స్ టీమ్‌ను కూడా మారుతీ సుజుకీ ఏర్పాటు చేసింది. అంతేకాకుండా సర్వీస్ కార్యకలాపాల సహకారం కోసం ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లను, వాయిస్ బాట్‌లను కూడా కంపెనీ అందుబాటులోకి తెచ్చింది.






## శాంసంగ్ నుంచి కొత్త ఫోన్.. ధర తక్కువే..

శాంసంగ్ తన పాపులర్ గెలాక్సీ ఎం సిరీస్‌లో మరో కొత్త ఫోన్‌ను లాంచ్ చేసింది. సరికొత్త గెలాక్సీ ఎం36 5జీని విడుదల చేసింది. ఈ స్మార్ట్ ఫోన్ 5ఎన్ఎం ఎక్సినోస్ 1380 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ఇది స్మూత్ గేమింగ్, మల్టీటాస్కింగ్ కోసం వేపర్ కూలింగ్ ఛాంబర్‌ను సపోర్ట్ చేస్తుంది.
120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, విజన్ బూస్టర్ టెక్నాలజీతో స్లీక్, 7.7 ఎంఎం సన్నని బాడీ, 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ+ సూపర్ అమోల్డ్ డిస్‌ప్లేను కలిగి ఉంది.గూగుల్‌తో సర్కిల్ టు సెర్చ్, జెమినీ లైవ్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ + ప్రొటెక్షన్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫీచర్లు, సెగ్మెంట్‌ఫస్ట్ ఆఫర్లు ఇందులో ఉన్నాయి.
వెల్వెట్ బ్లాక్, సెరీన్ గ్రీన్, ఆరెంజ్ హేజ్ అనే మూడు రంగుల్లో ఈ ఫోన్ అందుబాటులో ఉండనుంది.
షేక్ ఫ్రీ వీడియోలు, బ్లర్ ఫ్రీ ఫోటోల కోసం ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తో కూడిన 50 మెగాపిక్సెల్ ట్రిపుల్ రియర్ కెమెరాను ఇందులో అందించారు.
ఫ్రంట్, రియర్ కెమెరాలలో 4కే వీడియో రికార్డింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఇమేజ్ నాణ్యతను పెంచడానికి ఆటో నైట్ మోడ్, ఫోటో రీమాస్టర్, ఆబ్జెక్ట్ ఎరేజర్ వంటి ఫీచర్లతో వస్తుంది. ముందు భాగంలో స్పష్టమైన సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 13 మెగాపిక్సెల్ కెమెరా ఉంది.25వాట్ ఫాస్ట్ ఛార్జింగ్‌తో 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ, సింగిల్ ఛార్జింగ్‌తో ఎక్కువ గంటలు వినోదం, ఉత్పాదకతను అందిస్తుంది. వేగవంతమైన డౌన్‌లోడ్, అంతరాయం లేని స్ట్రీమింగ్ కోసం డివైజ్ పూర్తి 5జీ కనెక్టివిటీని సపోర్ట్ చేస్తుంది.
ఈ ఫోన్ వన్ యుఐ 7 తో వెళుతుంది, ఇది మరింత క్రమబద్ధమైన డిజైన్, కస్టమైజబుల్ విడ్జెట్లు మరియు లాక్ స్క్రీన్లో రియల్‌టైమ్ అప్డేట్ల కోసం నౌ బార్ అనే కొత్త ఫీచర్ను పరిచయం చేస్తుంది.
ఆండ్రాయిడ్ ఓఎస్ ఆరు జనరేషన్ అప్‌గ్రేడ్ లు, ఆరేళ్ల సెక్యూరిటీ అప్ డేట్స్ కు శాంసంగ్ హామీ ఇస్తోంది. ఈ విభాగంలో కొత్త బెంచ్ మార్క్ ను సెట్ చేస్తోంది.
గెలాక్సీ ఎం36 5జీ స్మార్ట్ ఫోన్ 6జీబీ+128జీబీ వేరియంట్ ధర రూ.16,499గా, 8జీబీ+128జీబీ వేరియంట్ ధర రూ.17,999గా, 8జీబీ+256జీబీ వేరియంట్ ధర రూ.20,999గానూ నిర్ణయించారు.
గెలాక్సీ ఎం36 5జీ స్మార్ట్ ఫోన్‌లను జూలై 12 నుంచి శాంసంగ్, అమెజాన్ వెబ్‌సైట్‌లతోపాటు

# పిక్సెల్ స్మార్ట్‌ఫోన్ల నిషేధం



ప్రముఖ టెక్ దిగ్గజ కంపెనీ గూగుల్‌కు జపాన్ కోర్టులో చుక్కెదురైంది. గూగుల్ పేటెంట్ ఉల్లంఘించిందంటూ వేసిన దావాకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చింది. జపాన్‌లో పిక్సెల్ 7, పిక్సెల్ 7 ప్రో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలను నిషేధించాలని పేర్కొంది. పేటెంట్ పొందిన ఎల్‌టీఈ టెక్నాలజీని అనుమతి లేకుండా గూగుల్ చట్టవిరుద్ధంగా ఉపయోగిస్తోందని ఆరోపిస్తూ ఇటీవల కోర్టులో వేసిన దావాకు అనుకూలంగా తీర్పు వెలువడింది.
**ఈటీన్యూస్ ప్రచురించిన తాజా నివేదిక ప్రకారం..**
4జీ నెట్‌వర్క్‌లో ఉపయోగించే నిర్దిష్ట కమ్యూనికేషన్ పద్ధతిపై వివాదం మొదలైంది. ఎల్‌టీఈ టెక్నాలజీపై జపాన్‌లో ఇప్పటికే పేటెంట్ తీసుకున్నట్లు పాన్‌టెక్ సంస్థ దావాలో పేర్కొంది. దేశ చట్టాలకు విరుద్ధంగా గూగుల్ పిక్సెల్ ఫోన్‌లో ఈ టెక్నాలజీని వాడుతున్నట్లు తెలిపింది. దాంతో విచారణ జరిపిన జపాన్ కోర్టు ఆ దేశంలో పిక్సెల్ సిరీస్ ఫోన్‌లను నిషేధిస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. 'అక్నాలెడ్జ్‌మెంట్ సిగ్నల్' లేదా ఏసీకే అని పిలువబడే నియంత్రణ సిగ్నల్ పరికరాలు, బేస్ స్టేషన్ల మధ్య కమ్యునికేషన్ ఎలా ప్రసారం అవుతుందనే దానిపై కంపెనీ, దావా వేసిన వారిలో పరస్పరం భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఈ ఎల్‌టీఈ టెక్నాలజీ జపాన్ పేటెంట్ చట్టం కింద సంరక్షించబడుతుంది. దాంతో జపాన్ కోర్టు చర్యలు తీసుకుంది.
కోర్టులో దావా వేసిన పాన్‌టెక్ కంపెనీ స్వయంగా స్మార్ట్ ఫోన్ వ్యాపారం నుంచి నిష్క్రమించినప్పటికీ, దాని మిగిలి ఉన్న పేటెంట్లు ఇప్పటికీ యాక్టివ్‌గానే ఉన్నట్లు తెలిపింది. గూగుల్ పిక్సెల్ 7, 7 ప్రో సరైన లైసెన్సింగ్ లేకుండా ఈ సాంకేతికతను ఉపయోగించాయని టోక్యో డిస్ట్రిక్ట్ కోర్టు తెలిపింది. దాంతో ఈ మోడళ్ల అమ్మకాలపై మాత్రమే కాకుండా దిగుమతులు, ప్రకటనలు, జపాన్‌లో ఈ మోడళ్ల ప్రదర్శనపై కూడా నిషేధాన్ని విధించింది. విచారణ సందర్భంగా కంపెనీ ప్రవర్తనపై కోర్టు తీవ్ర విమర్శలు చేసింది. గూగుల్‌ది 'చిత్తశుద్ధి లేని వైఖరి'గా అభివర్ణించింది.






## జూలైలో బ్యాంకు సెలవులు.. ఇదిగో ఈ రోజుల్లోనే..

ప్రాంతీయ సెలవులు, వారాంతపు మూసివేతల కారణంగా 2025 జూలైలో దేశంలోని పలు ప్రాంతాల్లో బ్యాంకులు 13 రోజులు మూతపడనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తన క్యాలెండర్ ప్రకారం సెలవుల జాబితాను విడుదల చేసింది. జూలైలో దేశవ్యాప్త ప్రభుత్వ సెలవులు లేవు. అయితే అన్ని ఆదివారాలు, రెండు, నాలుగో శనివారాలతో పాటు కొన్ని రాష్ట్రాలకు సెలవులు ఉంటాయి.
బ్యాంకుల సెలవుల జాబితా ప్రతి నెలా భిన్నంగా ఉంటుంది. వివిధ ప్రాంతాలను బట్టి ఆర్బీఐ ఈ జాబితాను జారీ చేస్తుంది. మీకు కూడా వచ్చే నెలలో బ్యాంకుకు సంబంధించిన ఏదైనా పని ఉంటే, సెలవుల జాబితాను చూసి మీరు ఇప్పుడు ప్లాన్ చేసుకోవచ్చు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం.. జూలైలో ప్రాంతీయ పండుగలు, సందర్భాల కారణంగా అనేక రాష్ట్రాల్లో బ్యాంకులకు వేర్వేరు రోజులు సెలవులు ఉంటాయి. రాష్ట్రాలు, ప్రాంతాలను బట్టి ఈ సెలవులు మారుతూ ఉంటాయి.
**జూలైలో బ్యాంకు సెలవులు**
**జూలై 3 (గురువారం) - త్రిపురలోని అగర్తలాలో ఖర్చి పూజ**
**జూలై 5 (శనివారం) - జమ్మూ కశ్మీర్ లో గురు హరోబింద్ జీ జయంతి**
**జూలై 6 - ఆదివారం**
**జూలై 12 - రెండో శనివారం**
**జూలై 13- ఆదివార**
**జూలై 14 (సోమవారం) - మేఘాలయలోని షిల్లాంగ్ లో బెహ్ దేంఖ్లామ్ ఫెస్టివల్**
**జూలై 16 (బుధవారం) - ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో హరేలా ఫెస్టివల్**
**జూలై 17 (గురువారం) - మేఘాలయలోని షిల్లాంగ్ లో యు తిరోత్ సింగ్ వర్ధంతి**
**జూలై 19 (శనివారం) - త్రిపురలోని అగర్తలాలో కేర్ పూజ**
**జూలై 20 - ఆదివారం**
**జూలై 26 - నాలుగో శనివారం**
**జూలై 27 - ఆదివారం**
**జూలై 28 (సోమవారం) - సిక్కింలోని గ్యాంగ్‌టక్‌లో ద్రుక్పా త్షే-జీ**
ఈ సెలవులు నిర్దిష్ట రాష్ట్రాలకు మాత్రమే వర్తిస్తాయి. ఆ రోజుల్లో దేశంలోని ఇతర ప్రాంతాల్లో బ్యాంకు శాఖలు తెరిచే ఉంటాయి. ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఏటీఎంలు, మొబైల్ బ్యాంకింగ్ సేవలు అన్ని సెలవు దినాల్లోనూ కొనసాగుతాయి. అయితే చెక్ క్లియరెన్స్, నెఫ్ట్, ఆర్టీజీఎస్ లావాదేవీల్లో స్వల్ప జాప్యం జరిగే అవకాశం ఉంది.




# ఎయిరిండియా ప్రమాద బాధితుల కోసం ట్రస్ట్..!

ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఎకనామిక్ టైమ్స్ కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు.
ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం.

తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం,



క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి.

తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ఫైనాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది.

# తత్కాల్ రూల్స్, ఆధార్ పాన్ లింక్.. జులై నుంచి రాబోయే మార్పులివే!

కొత్త క్యాలెండర్ సంవత్సరం ప్రారంభంలోనో.. ఆర్థిక సంవత్సరం మొదలైనప్పుడో సామాన్యులను ప్రభావితం చేసే ఆర్థిక మార్పులు ఎక్కువగా ఉండడం సహజం. కానీ, ఈసారి జులైలో అనేక మార్పులు రాబోతున్నాయి. అందులో చాలా వరకు మనపై నేరుగా ప్రభావం చూపేవే. తత్కాల్ రూల్స్, ఆధార్‌పాన్, క్రెడిట్ కార్డులకు సంబంధించినవి ఈ జాబితాలో ఉన్నాయి. అవేంటో చూసేయండి..
**పాన్‌కు ఆధార్ తప్పనిసరి**
పాన్ తీసుకోవాలంటే ఇకపై ఆధార్ తప్పనిసరి. జులై 1 నుంచి పాన్ కోసం ఆధార్ నంబర్, ఆధార్ వెరిఫికేషన్‌ను సీబీడీటీ తప్పనిసరి చేసింది. ప్రస్తుతం ఏదైనా గుర్తింపు కార్డు, జనన ధ్రువీకరణ పత్రం ఉంటే పాన్ జారీ చేస్తున్నారు. ఇకపై పాన్ తీసుకోవాలంటే ఆధార్ వివరాలు ఇవ్వాల్సిందే. ఇప్పటికే తీసుకున్న వారికి పాన్‌ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే.
**తత్కాల్ రూల్స్**
ఆధార్ అథంటికేషన్ పూర్తి చేసుకున్న వారికే జులై 1 నుంచి రైల్వే తత్కాల్ టికెట్లు బుక్ చేసుకొనే వెసులుబాటును కేంద్రం కల్పిస్తోంది. టికెట్ల బుకింగ్‌లో అక్రమాలు అరికట్టడమే లక్ష్యంగా ఈ నిబంధనను తీసుకొచ్చింది. జులై 15 నుంచి బుకింగ్ సమయంలో ఆధార్ ఓటీపీని కూడా ఎంటర్ చేయాల్సి ఉంటుంది.
**ఏజెంట్లకు అరగంట తర్వాతే**
తత్కాల్ టికెట్ల విషయంలో ఇంకో మార్పు కూడా రైల్వే శాఖ తీసుకొచ్చింది. రైల్వే అధీకృత ఏజెంట్లు తత్కాల్ బుకింగ్ ప్రారంభమైన 30 నిమిషాల తర్వాతే టికెట్లు



బుక్ చేసే అవకాశం ఇచ్చింది. అంటే ఏసీకి ఉదయం 10.30, నాన్‌ఏసీకైతే 11.30 గంటల తర్వాత మాత్రమే టికెట్లు బుక్ చేసుకోగలరు. జులై 15 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది.
**టికెట్ల ధర పెంపు**
టికెట్ ధరలను కూడా రైల్వే శాఖ సవరించింది. పెరిగిన ధరలు జులై 1 నుంచే అమల్లోకి రానున్నాయి. మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్ ఏసీ ప్రయాణానికి కిలోమీటరుకు ఒక పైసా, ఏసీ తరగతులకు 2 పైసలు చొప్పున ధరలు పెంచింది. 500 కిలోమీటర్లు దాటాక సెకండ్ క్లాస్ ప్రయాణానికి కిలోమీటరుకు ఒక పైసా వర్తిస్తుంది.
**క్రెడిట్ కార్డు రూల్స్**
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనల్లో మార్పులు చేసింది. జులై 1 నుంచి ఇవి అమల్లోకి వస్తున్నాయి. రూ.10వేలు పైబడి వాలెట్ లోడింగ్, రూ.50వేలు పైబడిన యుటిలిటీ పేమెంట్లు, రూ.10 వేలు దాటిన గేమింగ్ ట్రాన్సాక్షన్లపై ఇకపై 1 శాతం ఫీజు వర్తిస్తుంది. అన్ని రెంటల్ పేమెంట్లు, థర్డ్ పార్టీ అప్లికేషన్ల ద్వారా చేసే ఎడ్యుకేషన్ పేమెంట్లపైనా 1 శాతం ఫీజు వర్తింపజేస్తున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెల్లడించింది. ఆన్‌లైన్ గేమింగ్ లావాదేవీలపై రివార్డులను పూర్తిగా తొలగించింది.
**జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ కార్ల ధరలు పెంపు**
జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ కార్ల ధరలు జులై 1 నుంచి పెరగనున్నాయి. ముడిపదార్థాల వ్యయాలు పెరగడంతో 1.5% వరకు ధరలు పెంచనున్నట్లు జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తెలిపింది. కామెట్ నుంచి గ్లోస్టర్ వరకూ వివిధ మోడళ్లను ఎంజీ మోటార్స్ విక్రయిస్తోంది.
**ఐటీఆర్ డెడ్‌లైన్**
వాస్తవానికి జూన్, జులై నెలలు వస్తే ఐటీఆర్ ఫైల్ చేయడానికి పన్ను చెల్లింపుదారులు పోటీపడుతుంటారు. ఈ సారి ఆ సందడి కరవైంది. ఐటీఆర్ ఫారాల్లో మార్పులు చేయడంతో ఫైలింగ్ గడువును కేంద్రం సెప్టెంబర్ 15 వరకూ పొడిగించింది. దీంతో పన్ను చెల్లింపుదారులకు 45 రోజుల పాటు అదనపు సమయం దొరికింది. ఒకవేళ అన్ని పత్రాలు మీ దగ్గరుంటే గడువు తేదీతో సంబంధం లేకుండా రిటర్నులు దాఖలు చేయండి.
**బ్యాంకు సెలవులు**
జులై నెలలో సాధారణ సెలవులు మినహాయిస్తే మిగిలిన అన్ని రోజులూ బ్యాంకులు యథావిధిగా పని చేస్తాయి. పండగలు, ప్రత్యేక రోజులేవీ లేకపోవడంతో నెలంతా బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయి. 2, 4 శనివారాలు, ఆదివారాలు మినహాయిస్తే మిగిలిన రోజుల్లో నిక్షేపంగా పనులు చేసుకోవచ్చు.




## యుద్ధం చేస్తే సరిపోదు, ప్రభంజనం సృష్టించాలంటున్న నాగార్జున

బిగ్‌బాస్ 9 .. ఆగమనానికి సర్వం సిద్ధమవుతోంది. తాజాగా బిగ్‌బాస్ 9 లోగోనూ లాంచ్ చేస్తూ ప్రోమో రిలీజైంది. ఆటలో అలుపు వచ్చినంత సులువుగా గెలుపు రాదు. ఆ గెలుపు రావాలంటే యుద్ధం చేస్తే సరిపోదు, కొన్నిసార్లు ప్రభంజనం సృష్టించాలి. ఈసారి చదరంగం కాదు రణరంగం అంటున్నాడు కింగ్ నాగార్జున. ఈసారి కూడా హోస్ట్ నాగార్జునే అన్న విషయం ప్రోమోతో స్పష్టమైపోయింది.

**బజ్ హోస్ట్‌గా..**

కంటెస్టెంట్ల విషయానికి వస్తే.. కిర్రాక్ బాయ్స్ కిలాడీ గర్ల్స్ సీజన్ 2లో ఉన్నవారిలో చాలామంది ఈ షోలో భాగం కానున్నారు. అలాగే ఈ వారం మొదలవుతున్న కూకు విత్ జాతిరత్నాలు కామెడీ షోలోని కంటెస్టెంట్లు కూడా బిగ్‌బాస్‌లో పార్టిసిపేట్ చేయనున్నారు. అటు బిగ్‌బాస్ బజ్ హోస్ట్‌గా ప్రేరణ కంభాన్ని తీసుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆగస్టు నెలాఖరులో లేదా సెప్టెంబర్ మొదటివారంలో బిగ్‌బాస్ 9 షురూ కానుంది.

## నెవ్వర్ బిఫోర్ పాత్రలో రష్మిక.. కొత్త ప్రాజెక్ట్ ప్రకటన



'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. ''ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి''..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

''నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..'' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు.

ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప 2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.

## విడాకుల తర్వాత అద్దె ఇంట్లో ఉంటున్న స్టార్ హీరో



3 BHK..అద్దె ఇంట్లో ఉంటున్న ఎన్నో మధ్యతరగతి కుటుంబాల కల. ఈ కలను ఆధారంగా చేసుకుని తెరకెక్కిన చిత్రమే 3BHK. హీరో సిద్దార్థ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ ట్రైలర్ గురువారం రిలీజైంది. ఈ ఈవెంట్‌కు తమిళ స్టార్ హీరో రవి మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేశాడు.

**అద్దె ఇంట్లో ఉంటున్నా..**

రవి మోహన్ మాట్లాడుతూ.. ఇంతకుముందెన్నడూ అద్దె ఇంట్లో ఉండలేదు. నేను పుట్టినప్పటి నుంచి నాకు చెందిన ఇళ్లల్లోనే ఉన్నాను. కానీ, ఇప్పుడు మాత్రం అద్దె ఇంట్లో బతుకుతున్నాను. ఈ సినిమా నా జీవితానికి దగ్గరగా ఉంది. మిగిలిన జీవితాన్ని సంతోషంగా గడపాలనుకుంటున్నాను. ఈ మూవీ చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉంది అని చెప్పుకొచ్చాడు. కానీ ఇది జనాలకు అస్సలు మింగుడుపడలేదు.

**ప్రియురాలితో ఉండాలంటే..**

'అద్దె ఇంట్లో ఉండటమంటే లక్షలు రెంటు కట్టడం కాదు.. సొంతిల్లు లేక అగచాట్లు పడటం!', 'అయినా ఎందుకీ చెత్తంతా వాగుతున్నావు.. నువ్వు హీరోవి, కోట్లల్లో సంపాదిస్తున్నావు.. అద్దె ఇంట్లో కష్టాలు పడే కూలీలా మాట్లాడకు..', 'నీకు పెళ్లయి భార్య ఉంది, కానీ ఆమెను పక్కనపెట్టి ప్రియురాలు కావాలనుకున్నావ్, అలాంటప్పుడు అద్దె ఇంట్లోనే కదా ఉండాల్సింది! సింపతీ కార్డు వాడకు', 'అద్దింట్లో ఉంటున్నావ్.. కానీ సినిమాలు నిర్మిస్తున్నావ్' అంటూ రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు.

**సినిమా**

కాగా రవి మోహన్ ఆర్తి దంపతులు 2024లో విడిపోతున్నట్లు ప్రకటించారు. సింగర్ కెనీషాతో ప్రేమాయణమే దంపతుల మధ్య చిచ్చు పెట్టిందన్న రూమర్లున్నాయి. ప్రస్తుతం విడాకుల వ్యవహారం కోర్టులోనే ఉండగా భార్యాభర్తలు విడివిడిగా జీవిస్తున్నారు. 3 BHK సినిమా విషయానికి వస్తే.. ఆర్ శరత్‌కుమార్, దేవయాని, యోగిబాబు, మీతా రఘునాథ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జూలై 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## తొలిసారి మాస్ సాంగ్ పాడిన 'సుహాస్'



టాలీవుడ్ హీరో సుహాస్ తొలిసారి గాయకుడిగా మారాడు. తను నటిస్తున్న కొత్త సినిమా 'ఓ భామ అయ్యో రామ' కోసం అదిరిపోయే మాస్ సాంగ్‌ను ఆయన పాడారు. ఈ చిత్రంలో సుహాస్‌కు జోడిగా మాళవిక మనోజ్ నటించింది. ఈ ప్రేమకథ చిత్రానికి రామ్ గోదాల దర్శకత్వం వహించారు. ఈ సినిమాను వీ ఆర్ట్స్ బ్యానర్‌లో హరీశ్ నల్లా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డబ్బింగ్ దశలో ఉంది. జూలై 11న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. కాగా.. ఈ చిత్రంలో రవీందర్ విజయ్, బబ్లూ పృథ్వీ రాజ్, ప్రభాస్ శ్రీను, రఘు కారుమంచి, సాత్విక్ ఆనంద్, నయని పావనిముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రాధన్ సంగీతమందిస్తున్నారు.

## కన్నప్పను కాపాడిన రుద్ర!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా చెప్పుకుంటున్న కన్నప్ప నేడు వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి వార్తల్లోనే ఉంది. రుద్ర పాత్రలో ప్రభాస్ నటిస్తున్నాడని వార్తలు వచ్చిన నేపథ్యంలో సినిమా ఎలా ఉండబోతుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. అందరు అనుకున్నట్లుగా ఈ సినిమాను ప్రభాసే నిలబెట్టేవాడు.

ఈ సినిమాలో ఆయన కనిపించేది 20 నిమిషాలే అయినా.. ఆ సన్నివేశాలే సినిమాలకు కీలకం. సెకండాఫ్‌లో ప్రభాస్ ఎంట్రీ ఉంటుంది. రుద్ర పాత్ర తెరపై కనిపించగానే థియేటర్స్‌లో విజిల్స్ పడతాయి. ప్రభాస్ ఫ్యాన్స్ కోరుకున్నట్లుగానే ఆయన ఎంట్రీ గ్రాండ్‌గా ఉంటుంది. ఇక ఆయన చెప్పే డైలాగ్స్ విజిల్స్ కొట్టిస్తాయి. తిన్నడుతో పాటు నెమలితో రుద్ర చేసే కామెడీ సంభాషణలు ఆకట్టుకుంటాయి.

రుద్ర పాత్రకు ప్రభాస్‌ని తప్ప వేరే హీరోని ఊహించుకోలేమని సినిమా చూసిన నెటిజన్స్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. . ఇక మోహన్ బాబు తనదైన డైలాగ్ డెలివరీతో మహాదేవ శాస్త్రిగా అద్భుత నటన కనబరిచాడు. హీరోయిన్ ప్రీతి ముకుందన్ చక్కగా చేసింది. మంచు విష్ణు కూడా తన కెరీర్‌లో బెస్ట్ ఫెర్పార్మెన్స్ ఇచ్చాడు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో విష్ణు నటన అందరినీ ఆకట్టుకుంటుంది.



## తమ్ముడు కోసం బరువు పెరిగా.. సినిమాల కోసం ఉద్యోగం మానేశా..



''మా కథకి 'తమ్ముడు' సరైన టైటిల్. సినిమా చూశాక ప్రేక్షకులు కూడా అదే మాట చెబుతారు. ఈ సినిమాలో నితిన్‌కి అక్క పాత్ర చేశాను. నటన పరంగా చూస్తే నితిన్ మెచ్యూర్డ్‌గా కనిపిస్తారు. చాలా కష్టమైన సన్నివేశాలను కూడా సులభంగా చేశారు'' అని నటి లయ తెలిపారు. నితిన్ హీరోగా రూపొందిన చిత్రం 'తమ్ముడు'. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో వర్ష బొల్లమ్మ, సప్తమీ గౌడ కీలక పాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం జూలై 4న రిలీజ్ కానుంది. ఈ సినిమాలో నితిన్ అక్కగా ఝాన్సీ కిరణ్మయి పాత్రలో నటించిన లయ పంచుకున్న విశేషాలు.

2023లో ఇండియాకు..

వివాహం తర్వాత అమెరికాలో స్థిరపడిన నేను 2023 ఫిబ్రవరిలో ఇండియాకు వచ్చాను. అప్పుడు కొన్ని యూట్యూబ్ చానల్స్‌కు ఇంటర్వ్యూలు ఇచ్చాను. ఆ ఇంటర్వ్యూలు చూసిన 'తమ్ముడు' మూవీ టీమ్ నుంచి జూన్‌లో నాకు ఫోన్ వచ్చింది. నటిస్తారా? అని అడిగితే ఓకే అన్నాను. 'తమ్ముడు' కథ ఓ లైన్‌గా చెప్పారు. ఝాన్సీ కిరణ్మయి పాత్ర కోసం బరువు పెరగాలని చెప్పడంతో స్వీట్స్ బాగా తిని, 7 కిలోలు బరువు పెరిగాను. ఆ తర్వాత హైదరాబాద్‌కి వచ్చాక పూర్తి కథ విన్నాను. నా రీ ఎంట్రీకి 'తమ్ముడు' సరైన సినిమా అని బలంగా అనిపించి, నటించాను.

ఉద్యోగం మానేశా

'తమ్ముడు' సినిమా కోసం హైదరాబాద్ రావాలనుకున్నప్పుడే అమెరికాలో సాఫ్ట్‌వేర్ జాబ్ మానేశాను. అవకాశాలు కోరుకున్నప్పుడు రావు... అందుకే ఇండస్ట్రీ నుంచి వచ్చిన అవకాశం వదులుకోకూడదని వచ్చేశా. ఈ సినిమాలో బ్రదర్ అండ్ సిస్టర్ సెంటిమెంట్ భిన్నంగా ఉంటుంది. ఝాన్సీ కిరణ్మయి స్ట్రిక్ట్ ఆఫీసర్. కుటుంబాన్ని చూసుకుంటూనే, ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుంటుంది. నా క్యారెక్టర్‌లో స్ట్రిక్ట్‌నెస్‌తో పాటు ఎమోషన్, అఫెక్షన్ కూడా ఉంటాయి.

అమెరికాలోనే కాదు హైదరాబాద్‌లోనూ..

కథలో ప్రాధాన్యం ఉన్న పాత్రల్లోనే నటించాలని అనుకుంటున్నాను. నేను అమెరికా నటిని కాదు... పక్కా హైదరాబాద్ నటినే. నాకు అమెరికాలో ఇల్లు ఉంది. హైదరాబాద్‌లోనూ ఉంది. నాకోసం ఫ్లైట్స్‌లో బిజినెస్ క్లాస్ టికెట్స్, స్టార్ హోటల్స్‌లో వసతి ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. సినిమాలు ఉన్నప్పుడు హైదరాబాద్‌లోని నా ఇంట్లో ఉంటాను. ప్రస్తుతం శివాజీగారితో చేస్తున్న ఓ సినిమా తుది దశకు వచ్చింది. కొన్ని కథలు వింటున్నాను.



# రేసు గుర్రానికి సెలవిచ్చిన అనుశ్

**న్యూఢిల్లీ:** భారత ఈక్వెస్ట్రియన్ అనుశ్ అగర్వల్లా తన విజయాల కోసం సుదీర్ఘకాలంగా శ్రమించిన రేసు గుర్రానికి సెలవిచ్చాడు. సర్ కారామెల్లో అనే అశ్వంతో 25 ఏళ్ల అనుశ్ చెప్పుకోదగ్గ విజయాలు సాధించాడు. పారిస్ ఒలింపిక్స్‌లోనూ పోటీపడ్డాడు. ఆ విశ్వక్రీడల్లో డ్రెస్సెజ్ ఈవెంట్‌ను పూర్తి చేసిన తొలి భారతీయ రైడర్‌గా ఘనత వహించాడు. పతకం రౌండ్‌కు అర్హత సాధించలేకపోయినప్పటికీ గ్రూప్ 'ఇ'లో డ్రెస్సెజ్ ఈవెంట్ పోటీలో తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

ఇలా తన ఒలింపిక్ ముచ్చట కూడా తీర్చిన గుర్రం కారామెల్లోకు గురువారం వీడ్కోలు పలికాడు. 'థ్యాంక్యూ కారామెల్లో... నీవు కేవలం గుర్రానివే కాదు. అంతకుమించి మంచి భాగస్వామివి. నాకెంతో ముఖ్యమైన స్నేహితుడవు కూడా! నీవు నా కలల్నే కాదు... జాతి కలల్ని సాకారం చేశావ్. నీవల్లే ఒలింపిక్స్‌కు వెళ్లగలిగాను. మరెంతో మంది ఈక్వెస్ట్రియన్లకు ప్రేరణగా నిలిచావు. నిన్ను నేను ఎప్పటికీ మర్చిపోను. ఇన్నేళ్లు నా కోసం చెమటోడ్చిన నీకు విశ్రాంతి కావాలనే ఈ నిర్ణయం తీసుకున్నాను. హ్యాపి రిటైర్మెంట్ కారామెల్లో' అని భావోద్వేగంతో సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.

# వ్యక్తిగత జీవితం కన్నా.. క్రికెట్‌కే కేఎల్ రాహుల్ ప్రాధాన్యం: హేమంగ్ బదానీ

**టీమ్‌ఇండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ వ్యక్తిగత జీవితం కన్నా క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తున్నాడని ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన దిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ హేమంగ్ బదానీ కొనియాడాడు. మార్చిలో తొలిసారి తండ్రిగా మారిన రాహుల్ కుటుంబంతో సమయం గడపడాని కంటే, ఇంగ్లాండ్ పర్యటనకు ప్రాముఖ్యం ఇచ్చాడన్నాడు.**

టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ తమ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ప్రస్తుతం భారత జట్టులో కేఎల్ రాహుల్ అత్యంత సీనియర్ బ్యాటర్‌గా మారాడు. మార్చిలో అతడి భార్య అతియాశెట్టి మొదటి బిడ్డకు జన్మనిచ్చారు. ఈనేపథ్యంలో కుటుంబంతో సమయం గడపడానికంటే అతడు టీమ్‌ఇండియాకు ఆడటానికే ప్రాధాన్యం ఇచ్చాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ స్వచ్ఛందంగా భాగమయ్యాడు. శతకం కూడా బాదాడు. అలాగే లీడ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్, రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ సాధించాడు.

'దేశానికే తొలి ప్రాధాన్యం హేమాంగ్ భాయ్' అని ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు రాహుల్ తనతో అన్నాడని బదానీ మీడియాకు వెల్లడించాడు. "నేను ఇంగ్లాండ్‌కు భారత జట్టు కంటే కాస్త ముందుగా వెళ్లాలనుకుంటున్నాను. ప్రధాన టెస్ట్ సిరీస్ కంటే ముందు నేను సన్నాహక మ్యాచ్‌లు ఆడాలనుకుంటున్నాను. నాకు వ్యక్తిగత జీవితం కంటే కూడా దేశమే ముఖ్యం' అని కేఎల్ రాహుల్ చెప్పడం నిజంగా గ్రేట్. ఓ సీనియర్ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ తన పాత్ర పోషించాడు" అని హేమంగ్ బదానీ అతన్ని కొనియాడాడు.

ఇంగ్లాండ్ టూర్‌లో కేఎల్ రాహుల్ ఇప్పటి వరకు మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో, ఇండియా ఏ జట్టు తలపడిన రెండో అనధికార టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 116, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులు చేశాడు. అలాగే లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్.. తొలి ఇన్నింగ్స్‌లో 42, రెండో ఇన్నింగ్స్‌లో 137 రన్స్ సాధించాడు.





# రిషభ్ పంత్ సమాధానం విని షాకయ్యా: అజయ్ జడేజా

రిషభ్ పంత్ టీమ్‌ఇండియా తరఫున ఉత్తమ టెస్ట్ క్రికెటర్‌గా గుర్తింపు పొందాడు. ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అద్భుత రీతిలో సెంచరీలు సాధించాడు. ఈ ఫీట్ సాధించిన తొలి ఆసియా, మొదటి భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. బ్యాటింగ్‌లోనే కాదు, అతడి తీరులోనూ ఆత్మవిశ్వాసం ఉంటుంది! అందుకే కారు ప్రమాదానికి గురై పునరాగమనం చేసిన తర్వాత కూడా ఏ మాత్రం తడ'బ్యాటు' లేకుండా తిరిగి సత్తా చాటుతున్నాడు. పంత్‌కు తనమీద తనకున్న నమ్మకాన్ని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ అజయ్ జడేజా వివరించాడు. రిషభ్‌పంత్‌కు సుమారు 18 సంవత్సరాల వయసున్నప్పుడు 2015 16 సీజన్‌లో అతణ్ని దిల్లీ తరఫున రంజీ ట్రోఫీకి సెలక్టర్లు ఎంపిక చేయలేదు. ఆ సమయంలో అజయ్ జడేజా దిల్లీ జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. రంజీ ట్రోఫీ జట్టులో పంత్‌కు చోటు దక్కకపోయినా, ట్రైనింగ్ సెషన్‌కు హాజరు కావాలని తాను అతణ్ని కోరినట్లు జడేజా వెల్లడించాడు. అయితే, పంత్ ఇచ్చిన సమాధానం తనని ఆశ్చర్యపరిచిందని చెప్పాడు.

"నేను 2015లో కొన్ని రోజులు దిల్లీ కోచ్‌గా ఉన్నాను. సెలక్టర్లు పంత్‌ను రంజీట్రోఫీకి దిల్లీ జట్టు తరఫున ఎంపిక చేయలేదు. అయినా ప్రాక్టీస్ సెషన్‌కు హాజరు కావాలని నేను పంత్‌కు చెప్పాను. ప్రస్తుతం ఎంపిక కాకపోయినా ఫర్వాలేదు.. భవిష్యత్తులో అవకాశం ఉంటుందని చెప్పా. దానికి అతడు.. "ఏం ఫర్వాలేదు. వారికి నా అవసరం పడినప్పుడు.. వారే నన్ను ఇంటి నుంచి తీసుకువెళతారు" అని పంత్ సమాధానం చెప్పాడు. అది విని నేను షాకయ్యా' అని జడేజా గుర్తు చేసుకున్నాడు. తర్వాత పంత్ అనూహ్యంగా ఆ సీజన్‌లోనే జట్టులో అడుగు పెట్టాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే అర్ధ సెంచరీ సాధించాడు.

# ఇంగ్లండ్ గడ్డపై విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఐపీఎల్ 2025 ద్వారా పరిచయమై (రాజస్తాన్ రాయల్స్), 14 ఏళ్ల వయసులోనే క్యాష్ రిచ్ లీగ్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ (35 బంతుల్లో) బాదిన భారత ఆటగాడిగా రికార్డు నెలకొల్పిన వైభవ్ సూర్యవంశీ.. తన విధ్వంసాల పరంపరను కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్ సంచలన ప్రదర్శనల (7 మ్యాచ్‌ల్లో 206.56 స్ట్రయిక్‌రేట్‌తో సెంచరీ, హాఫ్ సెంచరీ సాయంతో 252 పరుగులు) అనంతరం ఎన్‌సీఏలో జరిగిన ఓ ప్రాక్టీస్ మ్యాచ్‌లో 90 బంతుల్లోనే 190 పరుగులు చేసిన వైభవ్.. ఇవాళ (జూన్ 27) ఇంగ్లండ్ అండర్19 జట్టుతో జరుగుతున్న తొలి వన్డేలో మరోసారి చెలరేగిపోయాడు. భారత్‌ఏ తరఫున 19 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 48 పరుగులు చేశాడు.

ఈ మ్యాచ్‌లో మరో ఐపీఎల్ చిచ్చరపిడుగు ఆయుశ్ మాత్రేతో కలిసి భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వైభవ్.. ఇంగ్లండ్ యువ బౌలర్లకు చుక్కలు చూపించాడు. వైభవ్ ధాటికి భారత్ 7 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 70 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ హాఫ్ సెంచరీకి రెండు పరుగుల దూరంలో మరో భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. వైభవ్ క్రీజ్‌లో ఉన్నంత సేపు నిదానంగా ఆడిన ఆయుశ్ మాత్రే.. వైభవ్ ఔటయ్యాక వరుసగా రెండు బౌండరీలు బాది ఔటయ్యాడు. మాత్రే 30 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 21 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో యంగ్ ఇండియా ఇంగ్లండ్ నిర్దేశించిన 175 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదిస్తుంది.



13 ఓవర్లు ముగిసే సరికి భారత్ స్కోర్ 104/3గా ఉంది. విహాన్ మల్హోత్రా (4), అభిగ్యాన్ కుందు (4) క్రీజ్‌లో ఉన్నారు. భారత ఇన్నింగ్స్‌లో వైభవ్, మాత్రేతో పాటు మౌల్యరాజ్‌సింగ్ చవ్డా (16) కూడా ఔటయ్యాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఫ్రెంచ్ 2, రాల్ఫీ అల్బర్ట్ ఓ వికెట్ పడగొట్టారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు 42.2 ఓవర్లలో 174 పరుగులకే కుప్పకూల్చారు. కనిష్క్ చౌహాన్ (101203), మొహమ్మద్ ఎనాన్ (101372) తమ స్పిన్ మాయాజాలంతో ఇంగ్లండ్ బ్యాటర్లను ముప్పతిప్పలు పెట్టగా.. పేసర్లు ఆర్ఎస్ అంబరీష్, హెనిన్ పటేల్ తలో రెండు వికెట్లు తీసి సత్తా చాటారు.ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో రాకీ ఫ్లింటాఫ్ (ఆండ్రూ ఫ్లింటాఫ్ కొడుకు) అర్ధ సెంచరీతో (90 బంతుల్లో 56; 3 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించగా.. ఇస్సాక్ మొహమ్మద్ (28 బంతుల్లో 42; 3 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు.

మిగతా బ్యాటర్లలో బెన్ డాకిన్స్ (18), బెన్ మేయర్స్ (16), జేమ్స్ మింటో (10) రెండంకెల స్కోర్లు చేయగా.. కెప్టెన్ థామస్ ర్యూ (5), జోసఫ్ మూర్స్ (9), రాల్ఫీ ఆల్బర్ట్ (5), జాక్ హోమ్ (5), తజీమ్ చౌద్రీ అలీ (1) సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. కాగా, 5 వన్డేలు, 2 టెస్ట్ మ్యాచ్‌ల కోసం భారత అండర్19 జట్టు ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది.



# చారిత్రక లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌ను చిత్తు చేసిన భారత్

భారత దివ్యాంగుల క్రికెట్ జట్టు (మిక్స్‌డ్) చారిత్రక లార్డ్స్ మైదానంలో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టును 2 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ చివరి ఓవర్‌లో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది.

అంగస్ బ్రౌన్ (47 బంతుల్లో 77; 5 ఫోర్లు, 5 సిక్సర్లు) మెరుపు అర్ధ శతకంతో చెలరేగాడు. భారత బౌలర్లలో వివేక్ కుమార్, కెప్టెన్ రవీంద్ర సంటే తలో వికెట్లు తీశారు.

అనంతరం బరిలోకి దిగిన భారత్.. ఓపెనర్ రాజేశ్ ఇరప్పా కున్నూర్ (29), సాయి ఆకాశ్ (34 బంతుల్లో 44) సత్తా చాటడంతో 19.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ గెలుపుతో భారత్ ఏడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ ఆధిక్యాన్ని 12కు తగ్గించింది. దీనికి ముందు జరిగిన రెండు మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ విజయం సాధించింది. క్రికెట్ మక్కాగా పిలువబడే లార్డ్స్ మైదానంలో ఇది తొలి దివ్యాంగుల అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్. ఈ గెలుపును భారత దివ్యాంగుల జట్టు 1983 వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్టుకు అంకితమిచ్చింది.

ఈ మ్యాచ్ జూన్ 25న జరిగింది. 42 ఏళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు లార్డ్స్ మైదానంలో కపిల్ డెవిల్స్ వెస్టిండీస్‌ను చిత్తు చేసి తొలిసారి జగజ్జేతగా అవతరించింది. జూన్ 25ను వరల్డ్ మిక్స్‌డ్ డిజేబులిటీ డేగా జరుపుకున్నారు.



# రెండో టెస్టుకు బుమ్రా దూరం?

**ఎడ్జ్‌బాస్టన్:** ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో అనూహ్యంగా ఓటమి చవిచూసిన టీమ్‌ఇండియా.. రెండో టెస్టుకు కఠిన సవాలును ఎదుర్కోబోతోంది. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడడం అనుమానమే. కొన్నేళ్లుగా బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అతడిపై ఎక్కువ భారం పడకుండా ఇంగ్లాండ్‌తో అయిదు టెస్టుల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడించాలని జట్టు యాజమాన్యం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఎడ్జ్‌బాస్టన్‌లో వచ్చే బుధవారం మొదలయ్యే రెండో టెస్టు నుంచి బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. అతడి స్థానంలో లెఫ్టార్మ్ పేసర్ అర్‌ష్‌దీప్ సింగ్ ఆడే అవకాశముంది. అతను ఇంకా టెస్టుల్లో అరంగేట్రం చేయలేదు.

**ఇంగ్లాండ్ జట్టులో ఆర్చర్**

భారత్‌తో రెండో టెస్టు కోసం ఫాస్ట్‌బౌలర్ జోఫ్రా ఆర్చర్‌ను జట్టులోకి తీసుకుంది ఇంగ్లాండ్. కొన్నేళ్లుగా గాయాలతో సతమతం అవుతున్న ఆర్చర్ టెస్టు జట్టుకు దూరంగా ఉన్నాడు. నాలుగేళ్ల కిందట భారత్‌తో అతను చివరి టెస్టు ఆడాడు. తొలి టెస్టులో ఇంగ్లాండ్ విజయం సాధించినప్పటికీ.. ఆ జట్టు బౌలింగ్ గొప్పగా సాగలేదు. అనుభవ లేమి సమస్యగా మారింది. ఈ నేపథ్యంలోనే ఆర్చర్‌కు జట్టులో చోటిచ్చారు ఇంగ్లాండ్ సెలక్టర్లు. ఇది తప్ప జట్టులో మార్పులేమీ లేవు.

**ఇంగ్లాండ్ జట్టు:** స్టోక్స్ (కెప్టెన్), పోప్, బ్రూక్, రూట్, డకెట్, క్రాలీ, జేమీ స్మిత్, సామ్ కుక్, బెతెల్, ఆర్చర్, బషీర్, కార్స్, ఒవర్టన్, టంగ్, వోక్స్.